క్లుప్తంగా

9 నామినేషన్లు దాఖలు

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గ అసెంబ్లీ స్థానానికి బుధవారం 9 మంది నామినేషన్లు దాఖలు చేసినట్లు ఆర్వో సుధారాణి తెలిపారు. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఈశ్వర్‌రెడ్డి, జయకుమారస్వామి, నారా మల్లికార్జునరెడ్డి, సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థిగా మధు, టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తరఫున షాబుద్దీన్, నేషనల్ మహాసభ అభ్యర్థిగా మల్లికార్జున, నేషనల్ డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా యూనుస్, నవ నిర్మాణ సమైక్య పార్టీ అభ్యర్థిగా మధుగౌడ్, జైభీమరావు భారత్ పార్టీ అభ్యర్థిగా సుస్మిత నామినేషన్‌లు దాఖలు చేశారు.

ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలి



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

పాములపాడు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువులో ముందుకు సాగాలని వివేకానంద విద్యావిహార్ హైస్కూలు కరస్పాండెంట్ గోపాల్ అన్నారు. బుధవారం స్థానిక వివేకానంద విద్యావిహార్ హై స్కూలులో 10వ తరగతిలో 100శాతం ఉత్తీర్ణతసాధించడంపై విద్యార్థులకు అభినందన సభ నిర్వహించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సత్కరించారు.

టెండర్లు మరోసారి వాయిదా

మహానంది: మహానంది దేవస్థానం కార్యాలయంలో బుధవారం వివిధ విభాగాలకు నిర్వహించిన టెండర్లు, బహిరంగ వేలాల్లో ఒకటి మినహా మిగిలినవి మరోసారి వాయిదా వేస్తున్నట్లు ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. అయితే గతేడాది ధరల కంటే సగానికి సగం తక్కువగా రావడంతో వాయిదా వేస్తున్నట్లు చెప్పారు. గోశాలలో ఎరువుకు బహిరంగ వేలం జరగగా మహానందికి చెందిన కాశీ విశ్వనాథ్ రూ.44,400కు దక్కించుకున్నట్లు వివరించారు. ఏఈఓ యరమల మధు, ఇన్‌చార్జ్ మల్లయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు తర్తూరులో బండలాగుడు పోటీలు

జూపాడుబంగ్లా: తర్తూరు శ్రీలక్ష్మీరంగనాథుని బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం అంతర్‌రాష్ట్రస్థాయి ఆరుపండ్ల ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ పీఎం నాగిరెడ్డి బుధవారం తెలిపారు. పోటీల్లో విజేతలకు వరుసగా రూ. 40వేలు, రూ.30వేలు, రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.8వేలు, రూ.5వేలు, రూ.4 వేల చొప్పున బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న ఎద్దుల యజమానులు రూ.600 ప్రవేశరుసుము చెల్లించి పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

26న న్యూకేటగిరీ ఎద్దుల పోటీలు

ఈనెల 26న అంతర్‌రాష్ట్రస్థాయి న్యూకేటగిరీ ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలకు వరుసగా రూ.50వేలు రూ.40వేలు, రూ.30వేలు రూ.20వేలు, రూ.15వేలు, రూ.10వేలు, రూ.8వేలు, రూ.5వేల చొప్పున నగదు బహుమతులు అందజేస్తామన్నారు. ఆసక్తి ఉన్న ఈనెల 24వతేదీ సాయంత్రం 5గంటల్లోగా రూ.600 ప్రవేశరుసుము చెల్లించి సెల్: 9502433409 నంబర్‌కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేయించుకోవాలని తెలిపారు.

ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం

శ్రీశైలం: మానవాళి నిత్యజీవన విధానంలో ఎదురయ్యే రుగ్మతలకు ఆయుర్వేద ఔషధాలతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని నాడీ వైద్యనిపుణులు డాక్టర్ రవితేజ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని ఆర్ట్ ఆఫ్ లివింగ్ అనుబంధ సంస్థ శ్రీశ్రీ తత్వ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.

శిల్పాను గెలిపించుకుందాం



ఏ.కోడూరులో పర్యటిస్తున్న ఎంపీపీ, నాయకులు

మహానంది: శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిని మరోసారి గెలిపించుకుందామని బండిఆత్మకూరు ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. బండిఆత్మకూరు మండలం ఏ.కోడూరు గ్రామంలో బుధవారం ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎంపీపీ దేసు వెంకటరామిరెడ్డి, ఉప సర్పంచ్ అవుటాల నాగేశ్వరరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుబ్రహ్మణ్యంరెడ్డి, కుమార్ పాల్గొన్నారు. కాకనూరులో మహేశ్వరరెడ్డి, బి.కోడూరులో శివారెడ్డి, వెంగళరెడ్డిపేటలో పల్లె సోమశేఖర్‌రెడ్డి, ఆదిలక్ష్మీరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం కొనసాగించారు.

నిత్య సాధనతోనే ఉత్తమ ఫలితాలు

మహానంది: విద్యార్థులు చదువులో రాణిస్తూ పోటీ పరీక్షల కోసం నిత్యం సాధన చేయాలని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వి.జయలక్ష్మి సూచించారు. మహానంది వ్యవసాయ కళాశాలలో భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి విద్యావిభాగం ఆధ్వర్యంలో ఎస్సీ–సబ్‌ప్లాన్ నిధుల్లో భాగంగా బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ వెంకటేష్, ఓఎస్‌ఏ ఎల్. విజయభాస్కర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న తనిఖీలు

పాములపాడు: ఎన్నికల నేపథ్యంలో మండలంలోని బానుముక్కల మలుపు వద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టులో రెవెన్యూ, పోలీసు సిబ్బంది తనిఖీలు కొనసాగిస్తున్నారు. బుధవారం ఆర్ఐ సుజాతబాయి ప్రతి వాహనం వివరాలు నమోదు చేసుకుంటూ క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు.

మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించండి..

సమస్యలు పరిష్కరిస్తా

- వైఎస్సార్‌సీపీ అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్
- అట్టహాసంగా నామినేషన్ కార్యక్రమం
- భారీగా తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు
- కిటకిటలాడిన పట్టణ రహదారులు





మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, చిత్రంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, లబ్బి వెంకటస్వామి, అశేష జనం మధ్య సాగుతున్న ర్యాలీ

నందికొట్కూరు: 'ఫ్యాను గుర్తుకు ఓటువేసి నన్ను మీ కుటుంబ సభ్యుడిగా ఆదరించండి.. నాతో ముందడుగు వేయండి.. మీ సమస్యలు నా సమస్యలుగా భావించి పరిష్కరిస్తానని' వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ నియోజకవర్గ ప్రజలను అభ్యర్థించారు. బుధవారం పట్టణంలోని నామినేషన్ కార్యక్రమం అట్టహాసంగా సాగింది. పట్టణంలోని పగిడ్యాల రోడ్డు బ్రహ్మంగారి మఠం నుంచి పాతబస్టాండ్, పటేల్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గం నడిబొడ్డున వైఎస్సార్‌సీపీ జెండాలు రెపరెపలాడాయి. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల దారులు నామినేషన్ ఘట్టం వైపే సాగాయి. పార్టీ శ్రేణులు వేలాది మంది తరలివచ్చారు. పట్టణంలోని అన్ని రహదారులు కిటకిటలాడాయి. బ్రహ్మంగారి మఠంలో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి పూజలు నిర్వహించి, ర్యాలీ ప్రారంభించారు. నామినేషన్ ర్యాలీలో సంప్రదాయ డప్పు వాయిద్యాలు, డీజే సౌండ్స్ సిస్టమ్స్‌లో పాటలకు కార్యకర్తలు కదం తొక్కుతూ, డ్యాన్స్‌లు వేస్తూ ముందుకు సాగారు. నామినేషన్ వేసేందుకు ప్రత్యేక వాహనంలో ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్‌కు, సిద్ధార్థరెడ్డికి అభిమానులు, కార్యకర్తలు గజమాలలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఆర్వో దాసుకు నామినేషన్ పత్రాన్ని సమర్పించారు.

విద్యా వైద్యంలో విప్లవాత్మక మార్పులు

విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఏకైక సీఎం జగనన్నే అని దారా సుధీర్ అన్నారు. పేద పిల్లలకు కార్పొరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ బడుల్లో ఇంగ్లిష మీడియం అమలు చేసి చరిత్రలో నిలిచారన్నారు. వైద్యంలో ఆరోగ్య శ్రీ పథకం కింద పేదలకు రూ. 2.50లక్షల నుంచి రూ. 25 లక్షలకు పెంచి వైద్యం అందించేందుకు సీఎం జగనన్న శ్రీకారం చుట్టారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. జగనన్న సురక్ష కింద డాక్టర్లు ఇంటి వద్దకు వచ్చి వైద్యం చేస్తున్నా రాష్ట్రం దేశంలో మన రాష్ట్రమే నన్నారు. ఇంటింటికి నాయకులు, కార్యకర్తలు వెళ్లి జగనన్న వల్ల మీకు మంచి జరిగింటే ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరాలన్నారు. నియోజకవర్గ ప్రజలు ఫ్యాను గుర్తుకు ఓటువేసి తను ఎమ్మెల్యే అభ్యర్థిగా, ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని ఆశీర్వాదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, ఉర్దూ అకాడమి రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, ఎంపీపీలు మురళీకృష్ణారెడ్డి, సువర్ణమ్మ, జెడ్పీటీసీలు యుగంధర్‌రెడ్డి, జగదీశ్వర రెడ్డి, సోమల సుధాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, కౌన్సిలర్లు, నాయకులు పుల్యాల నాగిరెడ్డి, శివరామకృష్ణారెడ్డి, లోకేష్‌రెడ్డి, రామలింగేశ్వరరెడ్డి, దుద్యాల సుధాకర్‌రెడ్డి, ఓంకార్ రెడ్డి, అక్తర్‌బాషా, జబ్బార్, అబుబక్కర్, శివనాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుంటేనే పేదల సంక్షేమం కొనసాగుతుందని శాప్ రాష్ట్ర చైర్మన్, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ నామినేషన్‌కు తరలివచ్చిన జనాన్ని చూసి ప్రతిపక్ష పార్టీ నాయకులకు దిమ్మ తిరిగిందన్నారు. సీఎం వైఎస్ జగనన్నతోనే గ్రామ స్వరాజ్యం సాకారమైందని చెప్పారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు సిద్ధార్థరెడ్డి పిల్లగాడు వాడితో ఏమవుతాదని వెటకారంగా మాట్లాడుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీని మోదీని కేడీ అని, కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డిని ఒక ఎద్దు ఉంది పండుకొని నిద్రపోతుందని విమర్శించిన బైరెడ్డి రాజశేఖరరెడ్డిపై మనపై విమర్శించకుండా ఉంటాడా అన్నారు. గతంలో ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వారు ఎవరైనా గౌరు వెంకటరెడ్డిని కలిస్తే వాళ్ల ఇంటికి తాళం వేస్తానని బెదిరించిన బైరెడ్డి ఇప్పుడు గౌరు దంపతులతో కలిసి తిరుగుతున్నాడంటే ఆయన ఇంటికి ఇప్పుడు తాళం ఎవరు వేయాలని నిలదీశారు. సెల్‌లో శివానందరెడ్డి పేరు చింగ్‌చాంగ్ అని పెట్టుకున్న వ్యక్తి రాజశేఖర రెడ్డి మనపై కూడా ఆరోపణలు చేశాడన్నారు. గతంలో సారా వ్యాపారం చేసి సంపాదించలేదా అన్ని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో ప్రభుత్వ ఆస్తులు కబ్జాలు వేల కోట్లు సంపాదించుకున్న మాండ్ర శివానందరెడ్డిపై తెలంగాణ ప్రభుత్వం కేసులు పెడితే సీఎం వైఎస్ జగనన్న కేసులు పెట్టించాడని ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వాలను అడ్డం పెట్టుకుని బైరెడ్డి రాజశేఖరెడ్డి, మాండ్ర శివానందరెడ్డి రూ.వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. డాక్టర్ దారా సుధీర్ గెలిచిన తర్వాత శిలాఫలకాలకు కోసం పని చేయొద్దని, నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారం కోసం పని చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని చెప్పారు. మిడుతూరు మండలంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. మిడుతూరు మండలానికి ఎత్తిపోతల పథకం మంజూరు చేయించడం ఖాయమన్నారు.

బొల్లవరంలో ప్రత్యేక పూజలు



బొల్లవరంలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న బైరెడ్డి సిద్దార్థరెడ్డి, దారా సుధీర్

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బొల్లవరం గ్రామంలో శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం ఉదయం నామినేషన్ దాఖలు చేసేందుకు బయలుదేరిన వారు మార్గం మధ్యలో బొల్లవరం గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా దేవాలయం వద్ద గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామి, ఎక్కలదేవి చంద్రమౌళి, గ్రామ నాయకులు రాఘవరెడ్డి, సురేష్‌యాదవ్, కాంతారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలే వైఎస్సార్‌సీపీకి బలం



శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరిన నాయకులు

ఆత్మకూరు: వైఎస్సార్‌సీపీకి ప్రజలే బలమని, అదే పార్టీని ఎన్నికల్లో గెలిపిస్తుందని వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ నాయకులు శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గరీబ్‌నగర్‌లో బుధవారం టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరికలు జరిగాయి. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఎంతగానో ఆకర్షితులయ్యారన్నారు. ప్రజల ఆశీస్సులతో మరోసారి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణిరెడ్డిని గెలిపిస్తారన్నారు. పట్టణంతో పాటు మండలంలో వైఎస్సార్‌సీపీకి మంచి ఆదరణ ఉందన్నారు. అనంతరం టీడీపీకి చెందిన నాయకులు ఆకుల సద్దాం, ఆకుల రహమాన్, గౌస్, ఆలీఅక్బర్ కుటుంబాలకు చెందిన 150 కుటుంబాల సభ్యులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. తాము ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి సిద్ధాంతాలు, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీ చేరుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పార్టీ పట్టణాధ్యక్షుడు సయ్యద్‌మీర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ సంక్షేమ పాలనకు ఓటేయండి



సమావేశంలో మాట్లాడుతున్న బుడ్డా శేషారెడ్డి

వెలుగోడు: ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి బుడ్డా శేషారెడ్డి విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించి.. ఎన్నికల ప్రచారంపై దిశానిర్దేశం చేశారు. ఆయన మాట్లాడుతూ.. నవరత్న పథకాలు కొనసాగాలన్నా, మెరుగైన అభివృద్ధి కావాలన్నా మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా కృషి చేసి పార్టీని అధికారంలోకి తెచ్చుకుందామన్నారు. నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలకు ఎలాంటి కష్టం వచ్చినా అండగా ఉంటానని, ప్రతిపక్ష పార్టీ నాయకులకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఏ సమస్య వచ్చినా.. అర్ధరాత్రి అయినా స్పందిస్తామని చెప్పారు. ఎన్నికల్లో రెండు ఓట్లూ ఫ్యాన్ గుర్తుకే వేయించి శ్రీశైలంలో శిల్పా చక్రపాణిరెడ్డిని ఎమ్మెల్యేగా, పోచా బ్రహ్మానందరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి, సర్పంచ్ జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, వాణిజ్య విభాగం ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు బల్లాని వెంకట సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, వైస్ ఎంపీపీలు శంకర్ నాయక్, చికెన్‌బాబు, ఎంపీటీసీలు రాజేష్, చాంద్ బాషా, షంషీర్ ఆలీ, ఖాదర్‌వలి, షాషాఖాద్రీ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిల్పాకు మద్దతుగా స్వచ్ఛంద ప్రచారం



రేగడగూడూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న దుబ్బా ఈశ్వరసాయి సిద్ధార్థరెడ్డి

వెలుగోడు: శ్రీశైలం నియోజకవర్గ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డి గెలుపునకు రేగడగూడూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ పక్షాన యువతరం స్వచ్ఛందంగా నిలబడింది. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ యువ నాయకుడు డాక్టర్ దుబ్బా ఈశ్వరసాయి సిద్ధార్థరెడ్డి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. బుధవారం గ్రామంలో దుబ్బా కుటుంబం వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్ చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నందిరెడ్డిగారి రామిరెడ్డి, దుబ్బా వెంకట్రామిరెడ్డి, గఫార్, మాజీ ఏపీపీ దుబ్బా నాగలక్ష్మిదేవి, దుబ్బా శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలో ఇంటింటా ప్రచారం

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని ఆ పార్టీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బూత్ కమిటీల నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

జగన్‌కు ఓటేస్తేనే పథకాలన్నీ కొనసాగుతాయి



నందిపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

మహానంది: జగన్‌కు ఓటేస్తేనే పథకాలన్నీ కొనసాగుతాయని, లేదంటే ఇప్పుడు అందుతున్న పథకాలన్నీ ఆగిపోతాయని సూర్యనందీశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ సాగేశ్వరరెడ్డి, నందిపల్లె సీనియర్ నేత మహానందిరెడ్డి తెలిపారు. నందిపల్లె, అబ్బీపురం, తిమ్మాపురం, గాజులపల్లె, గోపవరం, బుక్కాపురం, తమ్మడపల్లె, బొల్లవరం, మసీదుపురం, మహానంది, గాజులపల్లె ఆర్ఎస్, అల్లినగరం గ్రామాల్లో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అబ్బీపురంలో ఎంపీటీసీ పిట్టల సునీత, నాయకులు నలంద మహేశ్వరరెడ్డి, చింతకుంట్ల లక్ష్మీనాథరెడ్డి, రమణ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డిలను గెలిపించుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. మహానందిలోని పార్వతీపురం, ఈశ్వర్‌నగర్ కాలనీల్లో సర్పంచ్ చలం చలం శిరీష, మాజీ సర్పంచ్ జయసింహారెడ్డి, నాయకులు భూమా సుబ్బరామయ్య, సాంబిరెడ్డి, కుంచపు రవి, ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.

మోసకారి చంద్రబాబును నమ్మొద్దు

- ప్రభుత్వ పథకాలు సక్రమంగా రావాలంటే మళ్లీ జగనే సీఎం కావాలి
- ఫ్యాన్ గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించండి
- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- ఆత్మకూరు మండలంలో ఎన్నికల ప్రచారం



శ్రీపతిరావుపేటలో ఎమ్మెల్యే శిల్పాకు హారతి ఇస్తున్న మహిళలు



సిద్ధపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే శిల్పా

ఆత్మకూరు: ప్రజలు చంద్రబాబునాయుడు మాయమాటలు నమ్మి మోసపోవద్దని స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. బుధవారం ఇందిరేశ్వరం, శ్రీపతిరావుపేట, ముష్టపల్లి, సిద్ధపల్లి, పెద్ద అనంతపురం, బాపనంతపురం, నల్లకాలువ, కరివేన గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యేకు మహిళలు హారతులు, గజమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆయా గ్రామాల కూడళ్లలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపించే కొద్దీ చంద్రబాబునోట అబద్ధాల హామీలు కుప్పలుకుప్పలుగా వస్తాయని, ప్రతి ఇంటికీ కేజీ బంగారం, బెంజికారు ఇస్తానని తప్పుడు హామీలు ఇస్తారన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మితే ప్రజలు నట్టేట మునిగిపోతారన్నారు. గతంలో ఆయన పదవుల కోసం రైతన్నలకు రుణమాఫీ, నిరుద్యోగభృతి, బంగారు రుణాలమాఫీ, పొదుపు రుణాలు మాఫీలాంటి ఎన్నో హామీ ఇచ్చి గెలిచాక నెరవేర్చలేదని గుర్తుచేశారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా రావాలంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరిగి అధికారంలోకి రావాలన్నారు. పాదయాత్ర సమయంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన సంక్షేమ పథకాలు 99 శాతం పూర్తి చేసి.. హామీలను నెరవేర్చిన ఏకైక సీఎంగా నిలిచారని కితాబునిచ్చారు.

వైఎస్సార్‌సీపీకి ప్రజాదరణ

వైఎస్సార్‌సీపీకి ప్రజల ఆదరణ అధికంగా ఉందని, దీనిని చూసి టీడీపీ, జనసేన పవన్‌కళ్యాణ్, బీజేపీ పార్టీల్లో వణుకు పుడుతోందని ఎమ్మెల్యే చెప్పారు. అభివృద్ధి చేసే వారివైపే ప్రజలు ఉంటారన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, ఎమ్మెల్యేగా తనకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఆయా గ్రామాల్లో తాను ఎమ్మెల్యేగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురుకుంద శంకర్‌రెడ్డి, ఎంపీపీ తిరుపాలమ్మ, పార్టీ మండలాధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రమణారెడ్డి, పువ్వాడ భాస్కర్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు నారాయణరెడ్డి, వాణిపుల్లారెడ్డి, యల్లారెడ్డి, రవి నాయక్, మురళీధర్‌రెడ్డి, ఈశ్వర్‌రావు, నాగేశ్వర్ రెడ్డి, కుందూరు శివారెడ్డి, సుబ్బారెడ్డి, రాజు, రాజేష్, లక్ష్మన్న శ్రీనివాసులు, వెంకటరమణ, కరివేణ సురేష్, జయన్న, రామచంద్రుడు, శివరామ్, ద్రోణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.







తాటిపాడు, తూడిచెర్ల, 80బన్నూరు గ్రామాల నుంచి దారా సుధీర్ నామినేషన్ కోసం నందికొట్కూరు వెళ్తున్న నాయకులు, కార్యకర్తలు

పోటెత్తిన ప్రజాభిమానం



పగిడ్యాల నుంచి నామినేషన్ పర్వానికి తరలి వెళ్తున్న అభిమానులు, కార్యకర్తలు

సాక్షి నెట్‌వర్క్: నందికొట్కూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వేలాదిగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నందికొట్కూరు పట్టణానికి తరలి వెళ్లారు. నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారి మఠం నుంచి ప్రారంభమైన ర్యాలీలో పాల్గొన్నారు. మండుటెండలను లెక్కచేయకుండా పగిడ్యాల, నందికొట్కూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లి మండలాలకు చెందిన 15,000మంది నాయకులు, కార్యకర్తలు దారా సుధీర్, బైరెడ్డి సిద్ధార్థరెడ్డి వెంట అడుగులో అడుగువేస్తూ వెళ్లారు. మండుటెండల్లో వారి ప్రసంగాన్ని విన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావటాన్ని చూసి కూటమినాయకుల గుండెల్లో గుబులు పుట్టింది. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపును అడ్డుకోవడం ఎవ్వరికి సాధ్యం కాదని పలువురు పేర్కొంటున్నారు.

మనవడి కోసం ఎండను లెక్కచేయకుండా



ర్యాలీలో పాల్గొన్న 75ఏళ్ల సరోజమ్మ

దారా సుధీర్ నామినేషన్ కార్యక్రమంలో 75ఏళ్ల వృద్ధురాలు సరోజమ్మ పార్టీ పతాకాన్ని చేతబట్టుకొని మండే ఎండలను లెక్కచేయకుండా బ్రహ్మంగారి మఠం నుంచి పటేల్‌సెంటర్ వరకు ర్యాలీలో నడిచిరావటాన్ని చూసి పలువురు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలకరించగా తన మనుమడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపుకోసం తాను ఎంతటి ఎండల్లోనైనా నడుస్తానని చెప్పింది.





జలకనూరు నుంచి తరలివెళ్లిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, పాములపాడు నుంచి...



కొక్కెరంచ గ్రామం నుంచి..

నేడు వెలుగోడు మండలంలో ఎమ్మెల్యే ప్రచారం

వెలుగోడు: ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి మండలంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్ తెలిపారు. ఉదయం 8 గంటలకు మాధవరంలో ప్రచారం ప్రారంభిస్తాన్నారు. ఆ తరువాత మోత్కూరు, తిమ్మనపల్లి, బోయ రేవుల, అబ్దుల్లాపురం, గుంతకందాల గ్రామాల్లో పర్యటిస్తారన్నారు.

ఆత్మకూరు: స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి 26న బండిఆత్మకూరు మండలంలోని నారాయణపురం, చిన్నదేవలాపురం, సంతజూటూరు, పెద్దదేవలాపురం, బోదనం, పరమటూరు, లింగాపురం, జి.సి.పాలెం, 27న అదే మండలంలోని బి.కోడూరు, వెంగళరెడ్డిపేట, కడములకాలువ, ఈర్నపాడు, మణికంఠాపురం, సోమయాజులపల్లి, సింగవరం, ఎరుకల కాలనీలో ప్రచారం నిర్వహిస్తారని వైఎస్సార్‌సీపీ నాయకులు రాజమోహన్‌రెడ్డి, సయ్యద్‌మీర్ తెలిపారు. మండలాల కన్వీనర్లు, పార్టీ కార్యకర్తలు, నాయకులు విజయవంతం చేయాలని కోరారు.

వలంటీర్ల రాజీనామా

మిడుతూరు: మండల పరిధిలోని గ్రామ సచివాలయాల పరిధిలో ఇప్పటి వరకు వలంటీర్ల రాజీనామ వివరాలను బుధవారం ఎంపీడీఓ గంగావతి తెలిపారు. గ్రామసచివాలయాల వారీగా .. అలగనూరు ఏడు గురు, చింతలపల్లి 10 మంది, చౌట్కూరు నలుగురు, దేవనూరు ఐదుగురు, జలకనూరు 14 మంది , కడుమూరు నలుగురు, మాసపేట 10 మంది, మిడుతూరు–1 సచివాలయం 18 మంది, మిడుతూరు –2 సచివాలయం 09 మంది, నాగలూటి 10 మంది, తలముడిపి 11 మంది, వీపనగండ్ల ఏడుగురు రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

చంద్రబాబును ప్రజలు నమ్మరు



శ్రీశైలంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

శ్రీశైలంటెంపుల్: చంద్రబాబు చెప్పే అబద్ధాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్ అన్నారు. బుధవారం శ్రీశైలంలోని 9వ వార్డు పరిధిలోని శ్రీగిరి కాలనీ, కొత్తపేట, ఎస్సీ కాలనీ, ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో ఫ్యాను గుర్తుకు ఓటేయాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్‌రెడ్డి, ఎడుకొండలు, ప్రభావతి, కోటమ్మ, సవమ్మ తదితరులు పాల్గొన్నారు.